## ప్రజాస్వామ్య బలోపేతానికి ఎస్.ఐ.ఆర్ కీలకం



**మన తొలివెలుగు మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్** ప్రజాస్వామ్య బలోపేతానికి ఎస్.ఐ.ఆర్ అత్యంత కీలకమని మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన జీహెచ్ఎంసీ వార్డు నెం. 57 నాదర్‌గుల్‌లో ఓటరు నమోదు ప్రచారం ఓటరు నమోదు ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. యువతను ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించడం, ప్రతి ఇంటికి వెళ్లి ఫారం-6, ఫారం-8లు అందించారు. ఈ సందర్భంగా సుభాన్ యాదవ్ మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తు. కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు, రైతులకు రుణమాఫీ ఇస్తుందన్నారు. అందుకే అందరూ కాంగ్రెస్ జెండా కిందకు రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఓటరు జాబితాలో ప్రతి అర్హుడు పేరు నమోదు కావడం వివరాలు సరి చేసుకోవడం ప్రతి పౌరుడు బాధ్యత అని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ అత్యంత కీలక మైనదని ప్రతి ఒక్కరుకూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులను సంప్రదించి తమ వివరాలను సకాలంలో సరి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, మరాఠీ నర్సింగ్ రావు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అందెల శ్రీరాములు సమక్షంలో పార్టీలో చేరిన వివిధ కాలనీవాసులు



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్** మహేశ్వరం నియోజకవర్గంలో రోజురోజుకు ప్రజల నుంచి బీజేపీకివఆదరణ పెరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ సర్కిల్ ప్రశాంతి హిల్స్ డివిజన్ లోని జనప్రియ నగర్, అయోధ్య నగర్ కాలనీ వాసులు బీజేపీ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి రాజ్ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీరాములు కాలనీ వాసులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ దేశాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు పసునూరి, బిక్షపతి చారి, ప్రధాన కార్యదర్శి ఇంద్రావత్ రవి నాయక్వ,సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్ , నాగభూషణం , రఘునాథ్, బాలరాజు , సాయినాథ్, కిరణ్, రామకృష్ణ ముదిరాజ్, అభిమన్యు , మల్లేష్ పాల్గొన్నారు.

## ధర్మపురం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

**- కమిటీ చైర్మన్‌గా తడూరి పద్మ, కార్యదర్శిగా అనంత రెడ్డి**

**- నూతన సభ్యులను సన్మానించిన 10వ వార్డు కౌన్సిలర్ నల్ల మధు యాదవ్**



**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలోని ధర్మపురం గ్రామంలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఘనంగా ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణ కోసం ఈ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. దేవాలయ కమిటీ చైర్మన్‌గా తడూరి పద్మ, కార్యదర్శిగా తడూరి అనంత రెడ్డి ఎన్నికయ్యారు. అలాగే కమిటీ సభ్యులుగా వర్రే రాములు, నంది కృష్ణారెడ్డి, అంకర్ల రమేష్, జటంగి నరేందర్, ఎర్రోజు మదనాచారి, వర్రే వెంకటయ్య, వర్రే సోమయ్యలను నియమించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ నల్ల మధు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి, శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రసిద్ధి గాంచిన ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులు అంకితభావంతో పనిచేయాలని కౌన్సిలర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, భక్తులు యశ్వంత్, జటంగి పరశురాములు, జటంగి అశోక్, నల్ల మహేష్, ఏనుగుల మల్లయ్య, జటంగి నాగరాజు, ఏనుగుల గణేష్, వర్రే మహేష్, వర్రే యాదయ్య, పోల్లేబోయిన అశోక్, తడూరి శ్రీధర్ రెడ్డి, తడూరి రాజశేఖరరెడ్డి, తడూరి మధుసూధన్ రెడ్డి, తడూరి మాధవ రెడ్డి, వర్రే పెద్ద సోమయ్య, నల్ల సోమయ్య, ఏనుగుల బాలనర్సయ్య, నల్ల యాదయ్య, చీరబోయిన రాములు, జటంగి రాములు, ఎల్లముల నవీన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్** అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ బీఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షుడు షేక్ అఫ్జల్ తెలిపారు. జీహెచ్ఎంసీ జల్ పల్లి సర్కిల్ పరిధిలోని వాదే ముస్తఫా కాలనీలో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఓటర్లకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అర్హత ఓటరు ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తిగా నింపి సంబంధిత బీ.ఎల్.ఓ లకు అందజేయాలని కోరారు. ఎన్యూమరేషన్ ఫారాలు నింపి ఇస్తేనే ఓటు ఉంటుంది లేకపోతే ఓటు హక్కు కోల్పోతారని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హెల్ప్ డేస్కు ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.

## పాలకుల నిర్లక్ష్యంతో ఏండ్లు గడుస్తున్నా సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే

**బునాది గాని కాల్వ పనులను ప్రారంభించటంతో పాటు, ప్రజా సమస్యలు పరిష్కరించాలి.**



**మన తొలివెలుగు జూలై12మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్** దశబ్ద కాలంగా పాలకుల నిర్లక్ష్యంతో, మోత్కూర్ మండలంలోని అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని, ఇప్పటికైన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. మోత్కూర్ మండలం రాగిభావి సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం ఎన్నం వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.దశాబ్ద కాలంగా ఆత్మకూర్, మోత్కూర్, అడ్డగూడూర్ మండలాలకు సాగు, త్రాగు నిరందించే బునాది గాని కాల్వ పనులను పూర్తి చేసి, సాగు నీరు అందింస్తారని , ఆశతో ప్రజలు ఎదిరి చూస్తున్నారని, ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న మాదిరిగా ఉందని అన్నారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి, అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయడంలో పాలకులు విఫలం ఆవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బునాది గాని కాల్వ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చి, నిధులు కేటాయించినట్లు ప్రకటన చేసి, దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికి పనులు ప్రారభించలేదని, తక్షణమే పనులు చేపట్టేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి, డిగ్రీ కాలేజీ, రెవిన్యూ డివిజన్, బస్సు డిపో లాంటి అనేక ప్రజా సమస్యలు దశాబ్ద కాలంగా హామీలే తప్ప అమలుకు నోచుకోలేదని, గత ప్రభుత్వం కాలయాపన చేసి కాలం వెళ్ళతీసిందని, ఈ ప్రభుత్వం కూడ అదేవిధానం అవలంభిస్తుందని విమర్శించారు. అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యల కోసం పనిచేసిన నాయకులు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఉంటారనే విషయాన్ని పాలకులు గుర్తించాలని అన్నారు. విమర్శలు, ప్రతి విమర్శలు మాని, ఇప్పటికైనా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి, సమస్యల పరిష్కారాని స్థానిక ఎమ్మెల్యే తో పాటు, నాయకులందరు కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, ఎన్నం వెంకట్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ పానుగుల లక్ష్మి, ఎన్నం కలమ్మ, నారబోయిన వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణకు అందరూ సహకరించాలి

**-మోత్కూరు ఎమ్మార్వో పి. జ్యోతి**




**మన తొలి వెలుగు జూలై12:మోత్కూరు ప్రతి నిధి పబ్బు ప్రవీణ్** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని మోత్కూరు ఎమ్మార్వో పి. జ్యోతి కోరారు. అర్హులైన ప్రతి ఓటరు గడువులోపు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని, గడువు ముగిసిన తర్వాత దరఖాస్తు చేయాల్సి వస్తే సూర్యాపేటకు వెళ్లి నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అందువల్ల చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు గూదె మధుసూదన్ యాదవ్, ఆర్ఐ సుమన్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భీమిడి తిరుమల్ రెడ్డి, ఇన్‌చార్జ్ గుంటి సతీష్, మాజీ ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, బి ల్ ఏ 2 నాయిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు అమూల్యమైనది







**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్** ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు అమూల్యమైనదని జాబితాలో పేరు నమోదు చేయించేందుకు ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ సెక్రెటరీ ఏలిమేటి అమరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ తెలిపారు. బాలాపూర్ డివిజన్(62) జీహెచ్ఎంసీ పరిధిలో పాత గ్రామంలో బస్టాండ్ ఆవరణలో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమం జరుగుతున్నందున బీ.ఎల్. ఓ తో కాంగ్రెస్ పార్టీ కి చెందిన బీ.ఎల్.ఏ లతో సమావేశమై జరిగే కార్యక్రమాన్ని పరిశీలించిన వారు బీ.ఎల్. ఓ , బీ.ఎల్.ఏ అందర్నీ సమన్వయపరిచి ఓటర్లకు ఏ విధంగా వివరించాలో దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కును కోల్పోకుండా చేయవలసిన బాధ్యత తమపై ఉందని గుర్తు చేశారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు సమన్వయంతో అర్హులైన హోటల్ అందరికీ వారి సవరణ ఓటరు గుర్తింపు కార్డును పొందేలా తగు సూచన చేశారు. అదేవిధంగా ఏ రోజు అప్లికేషన్ ఆరోజు డిజిటలైజేషన్ చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో , కంటెస్టెడ్ ఎంపీటీసీ ఎర్ర సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ బీ.ఎల్.ఏ లు వంగేటి మధుసూధన్ రెడ్డి,రావుల లింగం,మేకల కిరణ్,మేకల మహేందర్, యువ నాయకులు చింతకింది భాను, సాయి, సాయి ముదిరాజ్,దిలీప్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన జెండా ఆవిష్కరణ చార్మినార్ నియోజకవర్గం ఇంచార్జి రాధాకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు







**మన తొలివెలుగు, చాంద్రాయణ గుట్ట ప్రతినిధి - శైలేష్ కుమార్ నార్కెట్ పల్లి.** చార్మినార్ నియోజకవర్గం లోని నాల్గవ డివిజన్ హరిబౌలిలోని లాల్ దర్వాజా మోడ్ క్రాస్ రోడ్ లో తెలంగాణ రక్షణ సేన జెండా ఆవిష్కరణ పండుగ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని చార్మినార్ ఇన్చార్జి పుప్పాల రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రూప్ సింగ్ హైదరాబాద్ జిల్లా నాయకులు మహేందర్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మనోజ గౌడ్ హాజరై జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.పుప్పాల రాధాకృష్ణ మాట్లాడుతూ తెలంగాణలో మళ్లీ టీఆర్ఎస్ పాలన వచ్చేంతవరకు పోరాడుతామని. పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాంచ జన్యం కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్తామన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి కలను సాకారం చేసేందుకు, తెలంగాణ నేతలలో ఆణిముత్యంగా వెలుగుతున్న కవితక్క నాయకత్వాన్ని చూసేంతవరకు మా పోరాటం ఆగదని తెలిపారు. బీజేపీ నుండి భారీ చేరికలు డివిజన్‌లో టీఆర్ఎస్ పార్టీ విధానాలకు ఆకర్షితులై బీజేపీ నుండి దయానంద్ ఆర్యా, అమూల్ ముదిరాజ్, చంద్ర మోహన్ చారీ, భరత్ తదితరులు పుప్పాల రాధాకృష్ణ ఆధ్వర్యంలో, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ సమక్షంలో పార్టీలో చేరారు. నూతన సభ్యులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యాకుత్పురా అబ్జర్వర్ జ్యోతి కులకర్ణి, మీనా చౌహాన్, హరిబోలి డివిజన్ అధ్యక్షులు పంకజ్ షిండే, యాకుత్పుర సీనియర్ నాయకులు మణికొండ విజయ్ కుమార్, పురాణా పుల్ డివిజన్ అధ్యక్షులు భాను గంగపుత్ర, వికాస్, సంతోష్, శారదా తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని , కవితక్క నామస్మరణతో నినాదాలు చేశారు.

